## విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేది.23-04-2017.**

# అసభ్యకర సందేశాలతో మహిళలను వేధిస్తున్న ఇద్దరు నిందితులు అరెస్టు

ది.21.04.2017న రాత్రి సమయంలో పటమట యన్.టి.ఆర్ సర్కిల్ సమీపంలో నివసిస్తున్న యువతి గవర్నర్‌పేట పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు వేరు వేరు ఫోన్ నెంబర్లనుండి బయటకు చెప్పుకోలేనటువంటి అసభ్య పధజాలంతో సందేశాలను పంపి మానశిక క్షోభకు గురి చేస్తున్నారని ఇచ్చిన ఫిర్యాదును స్వీకరించిన గవర్నర్‌పేట పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తును ప్రారంభించారు. దర్యాప్తులో బాగంగా గవర్నర్ పేట పోలీసులకు రాబడిన పక్కా సమాచారంతో నిన్న అనగా ది.22.04.2017న సాయంత్రం గవర్నర్‌పేట టూ డిపో సమీపంలో వలపన్ని ఇద్దరు నిందితులను అదుపులోనికి తీసుకుని విచారించి వారి వద్ద నుండి 5 సెల్‌ఫోన్‌లు, 32 సిమ్‌కార్డులు మరియు 9 మెమరీ కార్డులను స్వాధీనం చేసుకుని అరెస్టు చేయడం జరిగింది.

వివరాల్లోకి వెళ్ళితే.....

నిందితులు విజయవాడ యనమలకుదురుకు చెందిన పమిడిపాటి శ్రీనివాసరావు (39సం) ఇతను ఆర్.టి.సి.లో కండక్టర్‌గా పనిచేస్తున్నాడు. ఇతనికి భార్యా మరియు ఇద్దరు మగపిల్లలు ఉన్నారు. ఈ మధ్యకాలంలో ఇతను విపరీత దోరణికి పోయి అధికమైన కామవాంచతో బస్సులో కండక్టరుగా పనిచేయు సమయంలో బస్సులో ప్రయాణిస్తున్న మహిళలపై చేతులువేయడం మరియు వారు దిగే సమయంలో బస్సుమెట్ల వద్ద అడ్డంగా నిలబడి వారిని తడమటం చేస్తుంటాడు. ఈ క్రమంలోనే ఫోనుద్వారా మహిళలకు అసభ్యకరమైన సందేశాలను పంపించడం ద్వారా వికృతానందం పోందుతుంటాడు.

ఈ క్రమంలో బస్సులో ప్రయాణించు యువతులు చూపించే బస్సు పాస్‌లలోని నెంబర్లను వారికి తెలియకుండా తీసుకోవడం, తన భార్యకు తెలియకుండా ఆమె ఫోన్‌లో ఉన్న మహిళల నెంబర్లను తీసుకోవడం, మరియు రోడ్లుపై మరియు పేపరుప్రకటనలో వచ్చిన ఆడపిల్లల ఫోన్‌నెంబర్లను సేకరించి వారికి అసభ్యకరమైనటువంటి సందేశాలను పంపిస్తుంటాడు. ఒకే నెంబరు నుండి పంపితే అనుమానం వస్తుందని చాలాసిమ్‌కార్డులను తీసుకోవడం వాటి నుండి మహిళలను అసభ్యకరమైన సందేశాలను పంపించడం చేసేవాడు. ఈ క్రమంలోనే బస్సులో పరిచయం అయిన అజిత్‌సింగ్‌నగర్‌కు చెందిన మార్లపూడి శామ్యూల్ (30) కూడా ఇదే దోరణితో ఉండటంతో వీరికి స్నేహం ఏర్పడింది. వీరు ఇద్దరు కలిసి వారి ఎక్కడైనా సిమ్‌కార్డులు దొరికినా వెంటనే వాటిని ఉపయోగించి మహిళలకు వారు బయటకు చెప్పుకోలేని విధంగా అసభ్యకరమైన సందేశాలను పంపి వారిని మానసికంగా వేధించి వీరు పైచాచికానందం పోందుతుంటారు.

ఈ విధంగా వీరు ఇద్దరూ కలిసి సుమారు 200 మంది మహిళల ఫోన్‌నెంబర్లకు ఇటువంటి అసభ్యకర సందేశాలు పంపినట్లు విచారణలో తేలింది. వీరిని నిన్న అనగా ది.22.04.2017న సాయంత్రం గవర్నర్‌పేట పోలీసులు పక్కాపధకం ప్రకారం వీరు ఇద్దర్ని అదుపులోనికి తీసుకుని విచారించి వీరి వద్ద నున్న 5 సెల్‌ఫోన్లను, 9 మెమరీకార్డులను మరియు వివిధ కంపెనీలకు చెందిన 32 సిమ్‌కార్డులను స్వాదీనం చేసుకుని వారిని అరెస్టు చేయడం జరిగింది.

---xx---